క్లుప్తంగా

లక్ష తులసీ దళార్చన



వేంకటేశ్వర స్వామి

సారవకోట: మండలంలోని చీడిపూడి కల్యాణ వేంకటేశ్వర ఆలయంలో శనివారం స్వామి వారికి లక్ష తులసీదాళాలతో అర్చన నిర్వహించారు. ఈ నెల 16 నుంచి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వర స్వామివారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించినట్లు అర్చకుడు రామానుజాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

చెడు వ్యసనాలతో జీవితాలు నాశనం

ఆమదాలవలస: యువకులు, విద్యార్థులు మత్తుపదార్థాల జోలికి వెళ్లవద్దని ఆమదాలవలస ఎక్సైజ్ సీఐ సతీష్‌కుమార్ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలను శనివారం వివరించారు. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా చేస్తే తెలియజేయాలని కోరారు. హెచ్‌ఎం ఎస్.రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తుతో జీవితాలు చిత్తు

కొత్తూరు: యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని స్థానిక సీఐ చింతాడ ప్రసాదరావు అన్నారు. స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో సంకల్పం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో నడిచినప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరమన్నారు. సైబర్ నేరాలకు గురికాకుండా ఉండేందుకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ ఎండీ అమీర్ అలీ పాల్గొన్నారు.

రూ.2,23,500 ఆర్థికసాయం



రామారావుకు ఆర్థికసాయం అందజేస్తున్న ఎంఈఓ శ్రీనివాసరావు

కొత్తూరు: మండలంలోని సిరుసువాడ గ్రామానికి చెందిన కర్రి రామారావు కుమార్తె సంకీర్తనకు లీవర్ పాడవడంతో విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యం కోసం సుమారు రూ.50 లక్షలు అవరమని వైద్యులు సూచించారు. పేద కుటుంబం కావడంతో దాతల సాయం కోసం వేడుకున్నారు. మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రూ.34 వేలు, సిరువాడ గ్రామానికి చెందిన ప్రజలు రూ.1,39,500 విరాళాలు సేకరించారు. ఈ మొత్తాన్ని ఎంఈఓ శ్రీనివాసరావు చేతులు మీదుగా శనివారం రామారావుకు సిరుసువాడలో అందజేశారు. కొత్తూరుకు చెందిన భగత్ సింగ్ ట్రస్టు సభ్యులు రూ.50 వేల చెక్కును అందించారు. ట్రస్టు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులకు రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

వినియోగదారుడిని మోసగిస్తే జైలే..

ఆమదాలవలస: వస్తువుల నాణ్యత, ధరల విషయంలో వినియోగదారుడిని ఏ వ్యాపారైనా మోసగిస్తే జైలు శిక్ష తప్పదని న్యాయవాది, మండల వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు టి.ధనుంజయరావు అన్నారు. శనివారం జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని లక్ష్మీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వినియోగదారుల దినోత్సవం కార్యక్రమానికి హాజరయ్యారు. ఎవరైనా వ్యాపారులు మోసపూరిత ప్రకటనలు చేస్తే ఆరు నెలలు జైలు, రూ.20 లక్షల వరకు జరిమానా ఉంటుందన్నారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం బొడ్డేపల్లి రామకృష్ణ, ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు న్యాయం చేయాలి

ఎల్.ఎన్.పేట: పాతపట్నం మండలం కొరసవాడ గ్రామం వద్ద జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాలతో పోరాడుతున్న బాధితులకు న్యాయం చేయాలని జిల్లా పోలీసు అధికారులను పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. భామిని మండలం లివిరి గ్రామానికి చెందిన ఐదుగురు పాతపట్నం నుంచి వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టిందన్నారు. ఆ సమయంలో కారును పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కుమారుడు సాయి గణేష్ డ్రైవింగ్ చేసుకుంటూ వస్తున్నారని ఆరోపించారు. ప్రమాదం జరిగిన తరువాత బాధితులను పట్టించుకోకుండా ఎమ్మెల్యే తన కుమారుడిని కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నం చేయటం మరింత బాధాకరమన్నారు. రోడ్డు ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



ఎల్.ఎన్.పేట: కేక్ కట్ చేస్తున్న తూర్పుకాపు కుల రాష్ట్ర అధ్యక్షుడు మామిడి శ్రీకాంత్, తదితరులు



ఆమదాలవలస: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న చింతాడ రవికుమార్, నాయకులు



పాతపట్నం: నీలమణిదుర్గ ఆలయంలో జగనన్న పేరుతో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, నాయకులు, కార్యకర్తలు

జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

- జనం గుండెల్లో చెరగని ముద్ర
- సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు, ప్రజాప్రతినిధులు

రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదలకు ఎంతో మేలు జరిగిందని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, నాయకులు అన్నారు. నరసన్నపేట, పాతపట్నం, ఆమదాలవలస నియోజకవర్గాల్లో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్ చేశారు. మిఠాయిలు పంచి పెట్టారు. పేదలకు దుస్తులు, రోగులు పండ్లు పంపిణీతోపాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆమదాలవలస: పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న చింతాడ రవికుమార్, పార్టీ నాయకులు



నరసన్నపేట: పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న ధర్మాన కృష్ణదాస్



కొత్తూరు: మెట్టూరు బిట్-1 ఆర్‌ఆర్ కాలనీలో మాట్లాడుతున్న పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు



పొందూరు: శివాలయంలో పూజలు చేస్తున్న కళింగ కుల రాష్ట్ర అధ్యక్షుడు దుంపల లక్ష్మణరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎల్.ఎన్.పేట: చిన్నకొల్లివలస కాలనీలోని శివాలయంలో జగనన్న పేరిట పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: కేక్ కట్ చేస్తున్న తూర్పుకాపు కుల రాష్ట్ర అధ్యక్షుడు మామిడి శ్రీకాంత్



పొందూరు: శివాలయం వద్ద కేక్‌ను కట్ చేస్తున్న కళింగ కుల రాష్ట్ర అధ్యక్షుడు దుంపల లక్ష్మణరావు, కిల్లి వెంకట సత్యనారాయణ



ఎల్.ఎన్.పేట: చిన్నకొల్లివలస కాలనీలోని శివాలయం వద్ద కేక్ కట్ చేసి పంచిపెడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మెళియాపుట్టి: వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: ఓండ్రుజోలలో కేక్ కట్ చేస్తున్న పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ



మెళియాపుట్టి: వేణుగోపాల స్వామి ఆలయం వద్ద కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: జగనన్న పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న లోతుగెడ్డ సంతోష్, అభిమానులు



పాతపట్నం: నీలమణిదుర్గ ఆలయం వద్ద పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బూర్జ: నీలాదేవిపురంలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

నిండా మునిగిన రైతులు

- పొలాల్లో చేరిన వర్షం నీరు..
- వరి కుప్పలు కిందకు చేరిన నీరు
- కోయని వరి పొలాలు నేలమట్టం



మెళియాపుట్టి: పెద్దజగన్నాథపురంలో తడిసిన ధాన్యం బస్తాలను తీసుకెళ్తున్న రైతులు

పంట చేతికి అందివచ్చే సమయం, మరో పంట పండించుకునే సమయంలో వర్షం రైతులను నిండా ముంచింది. మరో ఏడాది పాటు తేరుకోలేని నష్టాన్ని మిగిల్చింది. ఖరీఫ్ వరి పంట చేతికి అందివచ్చే సమయమిది. కోతలు కోసి పొలాల్లోనే కుప్పలుగా పెట్టిన, యంత్రాల ద్వారా పంట కోతలు కోసి పొలం గట్లపై బస్తాలతో ధాన్యం ఉంచిన రైతులకు నాలుగు రోజులపాటు కురిసిన వర్షాలు తీరని నష్టాన్ని మిగిల్చాయి. రబీలో పంట పండుతుందని ఆశగా ఆరుతడి పంటలుగా మినుము, పెసర వేసుకున్న రైతులతోపాటు మొక్కజొన్న, రబీ వరిసాగు చేస్తున్న రైతులకు నష్టాన్ని మిగిల్చింది. ఇటుకల తయారీదారులు కూడా నష్టపోయామని ఆందోళన చెందుతున్నారు. పంట పొలాల్లో వరదను తలపించేలా నీరు చేరింది. సాగునీటి కాలువలు నిండుగా ప్రవహిస్తున్నాయి. వర్షం తగ్గినా మరో నాలుగైదు రోజులపాటు నీరు తగ్గేలా లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. పంట పొలాలను వ్యవసాయశాఖ అధికారులు సందర్శించి రైతులుకు పలు సూచనలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: దేవాది వద్ద తడిచిన వరి కుప్పలు



బూర్జ: నీలాదేవిపురంలో నీరు చేరిన పెసర పంట



నరసన్నపేట: మడపాం టోల్‌గేట్ వద్ద నేలకొరిగిన వరి పొలం



మెళియాపుట్టి: పెద్దజగన్నాథపురంలో తడిసిన ధాన్యం రాశి వద్ద మహిళా రైతు ఆవేదన



ఆమదాలవలస: రావికంటిపేటలో తడిసిన ధాన్యం బస్తాలను తరలిస్తున్న రైతులు



జలుమూరు: మాకివలస వద్ద నీటిలో ఉన్న వరి ఓవులు



ఎల్.ఎన్.పేట: తురకపేట వద్ద నీట మునిగిన పెసర పంట



ఎల్.ఎన్.పేట: దబ్బపాడు వద్ద నీట మునిగిన రబీ వరి పంట పొలాలు

చట్టాలపై అవగాహన అవసరం

మెళియాపుట్టి: మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టెక్కలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. మహిళలు, చిన్నారులకు జరుగుతున్న అన్యాయాలు, అరాచకాలు, లైంగిక వేధింపులపై చట్టాలు కల్పిస్తున్న రక్షణ గురించి తెలియజేశారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల పట్ల చూపుతున్న లింగవివక్ష నివారణకు చట్ట పరిధిలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మహిళలకు ఏవైనా సమస్యలుంటే న్యాయ సేవ సంస్థను సంప్రదిస్తే సలహాలు, సూచనలు అందిస్తామన్నారు. జాతీయ మహిళా కమిషన్ రిసోర్స్ సభ్యులు కుమారి, సౌజన్య, హరిప్రియ, తహసీల్దార్ పాపారావు, ఎంపీడీఓ ఎస్.పి.పండా, ఎంఈఓ దేవేంద్రరావు, ఏపీఎం త్రినాథమ్మ, ఏఎస్ఐ అప్పన్న, వెలుగు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న జడ్జి శ్రీనివాసరావు

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



138 ఆకారంలో కూర్చున్న చిన్నారులు

సారవకోట: మండలంలోని అవలింగి జేబీటీ పాఠశాల విద్యార్థులు జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో 138 ఆకారంలో కూర్చున్నారు. ఈ నెల 22న గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని చిన్నారులు ఈ ఆకారంలో కూర్చుని ఆయనకు నివాళులర్పించినట్లు పాఠశాల డైరెక్టర్ మోహనగాంధీ తెలిపారు.